బంగ్లాదేశ్‌లో 'కనిపిస్తే కాల్చివేత'

- చల్లారని రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం
- ఘర్షణల్లో 123 మంది మృతి
- దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధింపు
- స్వదేశానికి చేరుకున్న వెయ్యి మందిపైగా భారత విద్యార్థులు

శనివారం కర్ఫ్యూ సమయంలో ఢాకాలోని ఓ రోడ్డులో పహారా కాస్తున్న సైనికులు

ఢాకా: ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు, యువత ఆందోళనలతో బంగ్లాదేశ్ అట్టుడుకుతున్నది. ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో ఇప్పటి వరకు 123 మంది మరణించారని, వందలాది మంది గాయపడ్డారని స్థానిక మీడియా పేర్కొన్నది. ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు కఠిన చర్యలు తీసుకొన్నారు. దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించడంతోపాటు 'కనిపిస్తే కాల్చివేత' ఉత్తర్వులు జారీచేశారు. ఇంటర్నెట్, ఎస్ఎంఎస్ సర్వీసులను నిలిపివేశారు. పెద్దయెత్తున పోలీసులు, సైనిక బలగాలను మోహరించారు. పరిస్థితిని అదుపు చేయలేని క్రమంలో ఆందోళనకారులపై కాల్పులు జరిపేందుకు అధికారులకు అనుమతి ఇచ్చినట్టు అధికార అవామీ లీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఒబైదుల్ క్వాదెర్ తెలిపారు. ఢాకాలో సైనిక బలగాలు శనివారం పెట్రోలింగ్ నిర్వహించాయి. కర్ఫ్యూ ఆదివారం ఉదయం వరకు కొనసాగుతుందని, ఆ తర్వాత కొనసాగింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అధికార వర్గాలు తెలిపాయి.

ప్రధాని విదేశీ పర్యటన రద్దు

బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితుల వేళ ప్రధాని షేక్ హసీనా తన అధికారిక విదేశీ పర్యటనను రద్దు చేసుకొన్నారు. పర్యటనలో భాగంగా ఆమె స్పెయిన్, బ్రెజిల్ వెళ్లాల్సి ఉంది. మరో వైపు ఆందోళనలు చేస్తున్న విద్యార్థులను ప్రధాని చర్చలకు ఆహ్వానించారు.

నేను రజాకార్‌నా?

ఈనెల 14న ప్రధాని చేసిన ప్రకటన విద్యార్థులకు కోపం తెప్పించింది. 'స్వాతంత్ర్య సమర యోధుల పిల్లలకు రిజర్వేషన్ల ప్రయోజనాలు అందకపోతే.. ఇంకెవరు పొందాలి? రజాకార్ల మనవళ్లకా?' అని ప్రధాని హసీనా చేసిన వ్యాఖ్యలపై విద్యార్థులు మండిపడుతున్నారు. 'నేనెవరిని? రజాకార్‌నా?' అనే నినాదం ఎత్తుకొన్నారు. ప్రధాని వ్యాఖ్యలను తిప్పికొడుతూ 'నీవెవరు? నేనెవరు? రజాకార్, రజాకార్!' అనే నినాదం ప్రారంభించారు.

స్వదేశానికి తిరిగొస్తున్న భారత విద్యార్థులు

బంగ్లాదేశ్‌లో ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో అక్కడి భారత విద్యార్థులు స్వదేశానికి వస్తున్నారు. శనివారం నాటికి దాదాపు వెయ్యి మంది దేశానికి తిరిగి వచ్చారని భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇందులో 778 మంది సరిహద్దు రాష్ట్రాల గుండా రోడ్డు మార్గాల ద్వారా, దాదాపు 200 మంది ఢాకా, చిట్టగాంగ్‌ల నుంచి విమానాల్లో వచ్చారని తెలిపింది. బంగ్లాదేశ్‌లోని యూనివర్సిటీల్లో ఇంకా 4 వేల మంది భారతీయ విద్యార్థులు ఉన్నారని, వారితో ఢాకాలోని భారత రాయబార కార్యాలయం నిరంతర సంప్రదింపులు చేస్తున్నదని, తగిన సాయం అందజేస్తున్నదని వెల్లడించింది. బంగ్లాదేశ్‌లో ఉంటున్న భారతీయులు అత్యవసరం కాని ప్రయాణాలు చేయొద్దని, ఇండ్లలోనే ఉండాలని విదేశాంగ శాఖ అడ్వైజరీ జారీచేసింది.

అవార్డు స్వీకరిస్తున్న చంద్రశేఖర్

అవార్డు స్వీకరిస్తున్న శ్రీనివాస్

హైదరాబాద్ ఆఫీసర్లకు అవార్డులు

ప్రదానం చేసిన రాష్ట్రపతి

హైదరాబాద్, జూలై 20: హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు అధికారులు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులు అందుకొన్నారు. ఎయిర్ మార్షల్(రిటైర్డ్) బీ చంద్రశేఖర్‌ను రాష్ట్రపతి ముర్ము పరమ్ విశిష్ట్ సేవా మెడల్(పీవీఎస్ఎం)తో సత్కరించారు. చంద్రశేఖర్ హైదరాబాద్ దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీ కమాండెంట్‌గా పనిచేశారు. అదేవిధంగా ఏఎఫ్ఐ కమాండెంట్ ఎయిర్ మార్షల్ ఎస్ శ్రీనివాస్ రాష్ట్రపతి చేతుల మీదుగా అతి విశిష్ట్ సేవా మెడల్(ఏవీఎస్ఎం)ను అందుకొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ముర్ము సాయుధ బలగాలు, కోస్టు గార్డుకి చెందిన అధికారులకు మొత్తం 94 అవార్డులను ప్రదానం చేశారు.

2050 నాటికి ఐదేండ్లు పెరగనున్న ఆయుర్దాయం

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా మానవుల సగటు ఆయుర్దాయం 2050 నాటికి 5 ఏండ్లు పెరుగుతున్నదని 'లాన్సెట్' జర్నల్ నివేదిక వెల్లడించింది. స్త్రీ పురుషులు జీవితకాలం 73.6 ఏండ్ల నుంచి 78.1 ఏండ్లకు పెరిగే అవకాశముందని (2050 నాటికి) నివేదిక అంచనా వేసింది. అంటువ్యాధుల నివారణలో వైద్య చికిత్సలు అందుబాటులోకి రావటం భారత్‌లో జీవితకాలం పెరగడానికి దారితీస్తున్నదని నిపుణులు అభిప్రాయపడ్డారు. అంటువ్యాధుల ఉధృతి తగ్గొచ్చునని, వ్యాక్సినేషన్, పోషకాహారం, వైద్య విధానాలు ధనిక దేశాల్లో సగటు జీవితకాలం పెంచుతుందని నివేదిక తెలిపింది.

మెంచు, గొంజాలెజ్‌కు గాంధీ-మండేలా అవార్డు

న్యూఢిల్లీ: గ్వాటెమాలా మానవ హక్కుల ఉద్యమకారిణి రిగోబెర్టా మెంచు టుమ్, మెక్సికో రాజకీయ నేత, వ్యాపారవేత్త విక్టర్ గొంజాలెజ్ టొర్రెస్‌లకు గాంధీ-మండేలా పురస్కారం లభించింది. ఆదివాసీల హక్కుల కోసం మెంచు నిరంతరం పోరాడుతున్నారు. ఆమెకు 1992లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. గొంజాలెజ్ ఆరోగ్య సంరక్షణ రంగంలో విశేష కృషి చేస్తున్నారు. వీరికి ఈ పురస్కారాన్ని గాంధీ-మండేలా ఫౌండేషన్ శుక్రవారం మెక్సికోలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేసింది. గాంధీ, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు నెల్సన్ మండేలా చెప్పిన అహింస విలువలను ప్రచారం చేయడం, ప్రోత్సహించడం కోసం ఈ ఫౌండేషన్ ఏర్పాటైంది.

ఉగ్రవాదుల ఏరివేతకు 500 మంది పారా కమాండోలు

న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లో ఇటీవల ఉగ్రదాడులు పెరిగిన నేపథ్యంలో ముష్కరులను ఏరివేసేందుకు భారత ఆర్మీ 500 మంది పారా స్పెషల్ ఫోర్సెస్ కమాండోలను రంగంలోకి దించింది. ఇప్పటికే దేశంలో చొరబడిన 50-55 మంది పాక్ ఉగ్రవాదులను ఏరివేయడమే వీరి ప్రధాన లక్ష్యం. అధునాతన ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థతో పాటు ఉగ్రవాదుల వ్యూహాలకు ప్రతివ్యూహాలు అమలు చేసి, వారిని అంతం చేసే సామర్థ్యం వీరి సొంతం. అంతేకాకుండా టెర్రరిస్టులకు సహాయం, ఆయుధాలు అందుతున్న మార్గాలు, వారికి సహకారం అందిస్తున్న స్థానికులపై కూడా వీరు దృష్టి సారిస్తారు

ఈపీఎఫ్‌వోలో ఐటీ వసతులు

మెరుగుపర్చండి

కేంద్రానికి ఆఫీసర్ల సంఘం మొర

న్యూఢిల్లీ: ఉద్యోగ భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌వో)లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ)కి సంబంధించిన మౌలిక వసతులను మెరుగుపర్చాలని ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల సంఘం (ఈపీఎఫ్‌వోపే) కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని కోరుతూ ఇటీవల కేంద్ర కార్మిక శాఖ మంత్రికి ఓ లేఖ రాసింది. ఈపీఎఫ్‌లో సమాచార సాంకేతిక వ్యవస్థలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఐటీ మ్యాన్‌పవర్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉన్నదని ఆ లేఖలో పేర్కొన్నది. ఐటీ వ్యవస్థలో లోపాల వల్ల ఈపీఎఫ్ సభ్యులతోపాటు ఈటీఎఫ్ సేవలపై కూడా ప్రభావం పడుతున్నదని తెలిపింది. ముఖ్యంగా ఈపీఎఫ్‌వో సేవలకు పునాది లాంటి అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ తరచుగా మొరాయిస్తున్నదని వివరించింది. గత కొన్ని వారాల నుంచి ఈ అప్లికేషన్ చాలా నెమ్మదిగా పనిచేయడంతోపాటు కొన్నిసార్లు పూర్తిగా లాగౌట్ అయిపోతున్నదని పేర్కొన్నది.

దేశంలో 11.9 లక్షల అధిక కొవిడ్ మరణాలు

- అధికార లెక్కల కన్నా ఎనిమిది రెట్లు ఎక్కువ
- ఆదివాసీలు, దళితులు, ముస్లింలపై తీవ్ర ప్రభావం
- అణగారిన వర్గాల్లో భారీగా తగ్గిన ఆయుర్దాయం
- ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ, న్యూయార్క్ సిటీ వర్సిటీ సర్వే
- సర్వే నిర్వహణ తప్పు : నీతిఆయోగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: భారత్‌లో 2020లో నమోదైన కొవిడ్ మరణాల్లో సుమారు 11.9 లక్షల మరణాలు అధికం అని ఓ అంతర్జాతీయ సర్వే వెల్లడించింది. అధికారిక లెక్కల కన్నా ఆ మరణాల సంఖ్య 8 రెట్లు ఎక్కువ అని తెలిపింది. కొవిడ్ వచ్చిన తొలి ఏడాది ఆదివాసీలు, దళితులు, ముస్లిం జనాభాలో ఎక్కువ శాతం మరణాలు సంభవించాయని వివరించింది. అందులో పురుషుల కన్నా మహిళలు ఎక్కువగా మరణించారని తేల్చింది. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ సోసియాలజిస్ట్, న్యూయార్క్ సిటీ యూనివర్సిటీకి చెందిన ఎకనామిస్ట్ నేతృత్వంలోని బృందం ఈ అధ్యయనం చేపట్టింది. వయసు, లింగం, సామాజిక వ్యత్యాసం ఉన్నవారిపై కరోనా ప్రభావం ఎంతలా పడిందన్న కోణంలో ఈ అధ్యయనం చేశారు. ఈ సర్వే ప్రకారం.. మహిళలు, అణగారిన వర్గాల ఆయుర్దాయం ఎక్కువగా తగ్గింది. సామాజిక వర్గాల ప్రకారం చూస్తే.. ముస్లింలలో ఎక్కువగా ఆయుర్దాయం 5.4 ఏండ్లు తగ్గింది. ఎస్టీలు 4.1 ఏండ్లు, ఎస్సీలు 2.7 ఏండ్లు తగ్గినట్టు సర్వే తెలిపింది. హిందువుల్లో ఉన్నత కులాలు, ఓబీసీల జీవిత కాలం 1.3 ఏండ్లు మాత్రమే తగ్గిందని వివరించింది. ఇలాంటి మార్పులు వేరే ఏ దేశంలోనూ చోటుచేసుకోలేదని వెల్లడించింది. మహిళల్లో 17 శాతం మరణాలు అధికంగా నమోదయ్యాయని అధ్యయనం తేల్చింది.

నీతి ఆయోగ్ అభ్యంతరం

తాజా అధ్యయనంపై నీతి ఆయోగ్ సభ్యుడు వినోద్ పాల్ స్పందించారు. అధ్యయన నిర్వహణలో చాలా తప్పులు ఉన్నాయని తెలిపారు. సర్వే మెథడాలజీ సరిగా లేదని, దానివల్లే తప్పుడు అంచనాలు రూపొందించారని వెల్లడించారు. సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం ప్రకారం 99 శాతం మరణాలు రిజిస్టర్ అయ్యాయని వివరించారు.

పాక్‌లో పెరిగిన హిందూ జనాభా!

ఇస్లామాబాద్, జూలై 20: మన పొరుగు దేశమైన పాకిస్థాన్‌లో నివసిస్తున్న హిందూ జనాభా సంఖ్య పెరుగుతున్నది. ఈ ఇస్లామిక్ దేశంలో మైనారిటీలుగా ఉన్న హిందువులు గత ఏడాది నిర్వహించిన జన గణన ప్రకారం దేశంలోనే అతిపెద్ద మైనారిటీ వర్గంగా నిలిచారు. పాక్‌లో 2017లో హిందువుల సంఖ్య 35 లక్షలు ఉండగా, 2023 నాటికి ఆ సంఖ్య 38 లక్షలకు పెరిగింది. అయితే అదే సమయంలో మొత్తం జనాభాలో వారి శాతం 1.73 నుంచి 1.61కు తగ్గింది. అంటే మిగతా మైనారిటీల జనాభా వేగంగా పెరుగుతున్నట్టు అర్థమవుతున్నది. అలాగే ఆ దేశంలో క్రైస్తవుల సంఖ్య కూడా 26 లక్షల నుంచి 33 లక్షలకు పెరిగింది. గత ఏడాది పాకిస్థాన్‌లో నిర్వహించిన 7వ జనాభా, గృహ గణన వివరాలను పాకిస్థాన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ ఇటీవల విడుదల చేసినట్టు డాన్ పత్రిక వెల్లడించింది. ఆ వివరాల ప్రకారం 2023 నాటికి ఆ దేశ జనాభా 24కోట్లుగా నమోదైంది. ఆ దేశంలో ముస్లింల జనాభా 2017 (96.47 శాతం)తో పోలిస్తే 2023 (96.35 శాతం) నాటికి స్వల్పంగా తగ్గింది. ఆ దేశంలోని అన్ని మైనారిటీ కులాల వారి జనాభా గత ఆరేండ్లుగా పెరిగింది. అయితే మొత్తం జనాభాతో పోలిస్తే వారి శాతం అతి స్వల్పం.

ఉద్దేశపూర్వకంగానే డైట్ పాటించట్లేదు

న్యూఢిల్లీ: వైద్యులు సూచించిన విధంగా ఆహారం, మందులను ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ కావాలనే తీసుకోవట్లేదని ఎల్జీ వీకే సక్సేనా శుక్రవారం ఆరోపించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇంటి నుంచి భోజనం వస్తున్నా కావాలని తక్కువ కెలోరీల ఆహారాన్ని కేజ్రీవాల్ తీసుకుంటున్నారని ఎల్జీ విమర్శించారు. ఎల్జీ ఆరోపణలను ఆప్ ఖండించింది

వడదెబ్బతో బీఎస్ఎఫ్ అధికారి, జవాన్ మృతి

అహ్మదాబాద్: భారత్-పాక్ సరిహద్దుల్లో వడదెబ్బ వల్ల బీఎస్ఎఫ్ అధికారి, జవాన్ ప్రాణాలు కోల్పోయారు. గుజరాత్‌లోని హరామీ నల్లా కాలువ సమీపంలో బీఎస్ఎఫ్ సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. శుక్రవారం అసిస్టెంట్ కమాండెంట్ విశ్వదేవ్, హెడ్ కానిస్టేబుల్ దయాల్‌రామ్ వడదెబ్బకు గురై మరణించారు.

ఎన్నికల బాండ్ల సొమ్ము జప్తుపై రేపు విచారణ

న్యూఢిల్లీ: ఎన్నికల బాండ్ల పథకం కింద రాజకీయ పార్టీలు పొందిన సొమ్మును జప్తు చేయాలన్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈ నెల 22న విచారణ జరుపనుంది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమైనదని సుప్రీంకోర్టు ఫిబ్రవరి 15న తీర్పు చెప్పింది. బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలు పొందిన విరాళాలను జప్తు చేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని ఖేమ్ సింగ్ భాటి ఈ పిటిషన్ దాఖలు చేశారు.

చైనాలో కూలిన వంతెన

12 మంది మృతి.. 60 మందికిపైగా గల్లంతు

బీజింగ్: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల ధాటికి చైనాలోని ఓ వంతెన కుప్పకూలింది. షాక్సీ, సిచువాన్ ప్రావిన్స్ ఝుషుయ్ కౌంటీలో జాతీయ రహదారిపై నిర్మించిన వంతెన ఆకస్మిక వరదల తాకిడికి కూలింది. ఈ ఘటనలో కనీసం 12 మంది చనిపోయి వుంటారని, మరో 60 మందికిపైగా గల్లంతయ్యారు.

ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ | SVC లక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్
తారకరామ - కాచిగూడ | మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి | ఏఏఏ - అమీర్‌పేట్ | లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | PVR పివిఆర్ - మూసారంబాగ్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి | PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
ఎంక్యూబ్ - అత్తాపూర్ | PVR ఐకాన్ - హైటెక్ సిటీ | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఏషియన్‌రాధిక - కాప్రా | PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
జెపి ఎ/సి - చందానగర్ | PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
షా కాంప్లెక్స్ - చింతల్ | Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
సినీమార్ట్ - ఆర్.సి.పురం | Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | AMR ఎఎంఆర్ - మౌలాలి
ఎం.జె.ఆర్ - నారపల్లి | Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | Cinépolis సుధ ఎ/సి - శాలిబండ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | మిరజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR గలేరియా - పంజాగుట్ట | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి |

పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ | SVC ఈశ్వర్ - అత్తాపూర్
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | SVC సంగీత - ఆర్.సి.పురం
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీరమణ 70 - అంబర్‌పేట
విజేత 70 ఎ/సి - బోరబండ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
వైజయంతి ఎ/సి - నాచారం | సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్
సూపర్ ఎ/సి - బాలాపూర్ | తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
సాయిరంగ ఎ/సి - మియపూర్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
రాజ్యలక్ష్మీ ఎ/సి - ఉప్పల్ | శివశక్తి 70 ఎ/సి - కాప్రా
సాయిపూజా ఎ/సి - సూరారం | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ | శ్రీలక్ష్మీ కళామందిర్ - అల్వాల్
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ | GLOBAL CINEMAS LLP

UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డి)
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
మహాలక్ష్మీ 35 ఎ/సి - కొత్తపేట్ 11.05,2.45,6.30,10.10
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
జ్యోతి ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.30,6.30,10.00
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
తాళ్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ (తెలుగు 3డి) 11.30,3.00,10.00
వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజా ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.05,1.05,3.45,7.15,10.45PM
ఏఏఏ ఎ/సి - అమీర్‌పేట్ 9.50,1.15,3.30,7.00,10.30
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.20,12.30,3.55,7.20,10.45PM
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30PM
ASIAN శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.15,6.00,9.15PM
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 10.15,1.05,3.50,7.35,10.40PM
రాధిక ఎ/సి - కాప్రా 10.05,1.05,4.25,7.35,10.55
జెపి సినిమా ఎ/సి - చందానగర్ 10.00,1.05,4.20,7.25,10.45PM
షా కాంప్లెక్స్ ఎ/సి- చింతల్ 11.00,2.45,6.15,9.45PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.20,12.30,3.55,7.20,10.45
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.20,12.55,4.10,7.20,10.40PM
PRASADS ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,10.30PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 3డి) 12.15,7.05,10.50
PVR సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 2డి) 11.00,6.30,10.15 (హిందీ 2డి) 2.45PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డి) 10.05,7.25,11.00 (హిందీ 2డి) 1.50PM
PVR నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి) 11.30,3.15,7.00,10.45 (తెలుగు 2డి) 10.00AM (హిందీ 2డి) 1.45
PVR నెక్స్ గలేరియా - పంజాగుట్ట (తెలుగు 3డి) 10.00,1.45,6.20,10.05 (హిందీ 2డి) 4.30PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ (4DX తెలుగు) (తెలుగు 3డి) 11.25,3.10,6.55,10.40 (హిందీ 2డి) 10.00PM
PVR పివిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డి) 11.15,3.00,6.45 10.30 (హిందీ 2డి) 10.00PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.10,4.20,10.45
PVR ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ (తెలుగు 3డి) 10.20,7.05,10.50 (హిందీ 2డి) 4.10PM
PVR ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.20,7.05,10.50
PVR పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డి) 11.00,2.45,6.30,10.15
Cinépolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.00,11.15 (హిందీ 3డి) 7.40
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డి) 10.00,4.15 (హిందీ 2డి) 7.10
Cinépolis డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ (తెలుగు 3డి) 10.00,4.15,11.05 (హిందీ 2డి) 12.40PM, 2D 7.30
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ (తెలుగు 3డి) 10.00,4.15,11.05 (తెలుగు 2డి) 7.30 (హిందీ 2డి) 12.40 (హిందీ 3డి) 7.00PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ (తెలుగు 3డి) 10.00,4.10 (హిందీ 2డి) 12.35,7.25 (హిందీ 3డి) 11.00PM
మిరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ (తెలుగు 2డి) 11.40,3.20,6.30,10.15
మిరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ (తెలుగు 2డి) 11.40,3.20,6.30,10.15
మిరజ్ సినిమాస్ - చందానగర్ (తెలుగు 2డి) 11.40,3.20,7.00,10.40
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 2డి) 11.30,3.10,6.50,10.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ (తెలుగు 2డి) 11.20,3.00,6.40,10.20
INOX ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డి) 11.00,6.35 (హిందీ 2డి) 10.20PM
INOX జి.ఎస్.ఎమ్ ఎ/సి - మదీనాగూడ (తెలుగు 2డి) 11.15,3.00,6.45,10.30 (హిందీ 2డి) 10.30,9.50PM
INOX ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ (తెలుగు 2డి) 11.00,6.25 (హిందీ 2డి) 2.40,10.10PM
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ (తెలుగు 2డి) 10.45,6.15 (హిందీ 2డి) 2.30,10.00PM
INOX అశోక మాల్ - వై.జంక్షన్ (తెలుగు 2డి) 11.00,2.40,6.25,10.10
AMR ఎఎంఆర్ ఎ/సి - మౌలాలి 10.00,10.45PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,2.30,4.00,6.00,9.30
MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.00,4.15,11.05 (హిందీ 2డి) 12.40PM, 2D 7.30 10.00,2.00,4.00,7.00,10.30
MOVIETIME స్కై మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,9.00
సినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.30,1.05,4.30,7.10,10.35PM
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.00,2.35,6.10,9.50PM
TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్ 9.15,12.35,4.00,7.25,10.50PM
విజయలక్ష్మీ ఎ/సి - ఎల్‌బినగర్ 12.15,3.45,7.15,10.45PM
GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.30,12.15,3.45,7.15,10.45PM
అపర్ణ సినిమాస్ ఎ/సి - నల్లగండ్ల 12.30,4.40,5.30,7.359.00,11.10
GLOBAL CINEMAS LLP

సుదర్శన్ టికెట్ ధర 175/-, 110/-, 55/- 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.30,6.00,9.45

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 11.55,3.25,7.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.15,7.25,10.35
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.10,10.40
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 1.10,4.25,7.20,10.35
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 1.30,7.40
జెపి - చందానగర్ 1.15,4.20,7.25,10.30
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,6.30
cine సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,4.15,7.40,10.50
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.15,7.25,10.35
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.50,7.40PM
ఏఏఏ - అమీర్‌పేట్ 3.50,7.15,10.10
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.25PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.00PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.00,11.00PM
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.15,7.20,11.00PM
PVR గలేరియా - పంజాగుట్ట 2.45,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 1.55,10.50
PVR పివిఆర్ - మూసారంబాగ్ 12.30,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 4.25PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.20,10.45
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 4.20,10.45
PVR ఎస్2 - మల్లాపూర్ 12.05,6.25PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.00,11.15
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 4.00,11.15
Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 5.00,11.15PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.30,11.00PM
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 4.10PM
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 12.10,6.20PM
మిరజ్ - ఐడిపిఎల్ 12.10,6.20PM
మిరజ్ - చందానగర్ 12.10,6.20PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.45PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.20PM
లక్ష్మీనరసింహ - మియాపూర్ 4.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.00,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.40,7.00,10.30
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 4.00,10.30
INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 1.15,10.20
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.40,6.45
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.30,4.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.00,4.00,10.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,4.00,10.30
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.00
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.30,10.50PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.30,10.45PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.00,7.00PM

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
SVC లక్ష్మీ ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,2.45,6.30,10.15
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15PM
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 10.45,2.15,6.15,10.00PM
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శ్రీలక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.15,9.45PM
రాజ్యలక్ష్మీ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00PM
తాళ్కూరి ఎ/సి- ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00PM
GLOBAL CINEMAS LLP

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00 ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
మల్లికార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15 | సెన్సేషన్ సినిమాస్ - ఖైరతాబాద్ 11.15,6.30
శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30 | రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15 | అంజలి - సికింద్రాబాద్, తాళ్కూరి - ఇ.సి.ఐ.ఎల్ | SVC శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.45

PRASADS ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15,5.05,8.30,10.55
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30,5.10,7.40
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.40,7.40,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.35,7.50,10.20
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.25,1.45,4.40,7.50,11.10
PVR గలేరియా - పంజాగుట్ట 10.20,1.40,7.10,10.30
PVR ఎర్రమంజిల్ 10.20,4.20,7.40,11.00
PVR మూసారంబాగ్ 11.05,.4.35,7.20,10.20
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,7.40,11.00
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.00,7.50,11.10
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 11.00,7.10,10.30
PVR ఎస్2 - మల్లాపూర్ 12.30,3.50,7.10,10.30
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.50,4.10,7.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.15,4.10,7.30,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.20,4.20,10.40
INOX సత్వనెక్లిస్ - కవాడిగూడ 1.50,7.30,10.50
INOX అశోక - వై.జంక్షన్ 11.15,1.00,7.10,10.30
మిరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 12.00,3.20,6.35,9.45
మిరజ్ - ఐడిపిఎల్ 1.20,4.30,7.40,10.50
మిరజ్ - చందానగర్ 12.50,4.10,7.30,10.50
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 12.00,3.50,7.10,10.30
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.00,1.00,7.00,10.30
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 1.50,5.05,7.50,11.10
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.10,7.45,11.00
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 1.45,4.15,7.50,11.05
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్ 1.35,4.15,7.40,11.05
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 7.40,11.10
ASIAN సినీ స్క్వేర్-ఉప్పల్ 10.00,1.20,4.05,7.55,10.30
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 5.00,10.40
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 1.45,4.45,7.45
అమీర్‌పేట్ 9.55,1.05,4.15,7.25,10.35
AMB గచ్చిబౌలి 9.20,12.30,4.20,7.25,10.25
ASIAN ఎంక్యూబ్-అత్తాపూర్ 10.15,1.40,4.30,7.55,11.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.25,2.45,6.20,9.40
ASIAN ఆర్.సి.పురం 1.45,4.10,7.35,10.50
ASIAN రాధిక - కాప్రా 10.00,4.30,7.55,11.00
JP చందానగర్ 10.05,1.20,4.25,7.45,10.50
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.10,1.10,4.20,7.35,10.45
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 7.25,10.30
ASIAN సినీప్లానెట్ - కొంపల్లి 10.25,1.45,4.15,7.30,10.55
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్ 1.40,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.30,4.30,8.15,10.45
AMR మౌలాలి 10.00,1.15,4.30,7.45,11.00
అపర్ణ - నల్లగండ్ల 11.45,1.50,4.30,7.35,10.40
MYTHRI MOVIE DISTRIBUTORS LLP